మండమెలిగే కార్యక్రమం నిర్వహిస్తున్న తహసీల్దార్, జాతర కమిటీ సభ్యులు

వట్టివాగు అమ్మవార్ల గద్దె వద్ద 'మండ మెలిగే'

గూడూరు, జనవరి 5: వట్టివాగు సమ్మక్క–సారలమ్మ మినీజాతరలో బుధవారం మండ మెలిగే కార్యక్రమాన్ని జాతర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని మచ్చర్ల, అప్పారాజుపల్లి మధ్య అటవీప్రాంతంలో సమ్మక్క–సారలమ్మ జాతర ఘనంగా ఘనంగా జరుగుతుంది. బుధవారం అమ్మవార్ల గద్దెల వద్ద మండ మెలిగే కార్యక్రమాన్ని ప్రధాన పూజారి దారం సిద్ధు, ఇతర పూజారులతో కలిసి నిర్వహించారు. గద్దెలు, చుట్టూ ఉన్న ప్రాంతాన్ని వట్టిగడ్డితో శుభ్రం చేసి, గద్దెలను పసుపు, కుంకుమలతో పూజలు చేసి గద్దెల చుట్టూ పొలిపోశారు. 12వ తేదీన మినీజాతర ప్రారంభమవుతుందని, ఇదేరోజు పసుపు కుంకుమలు మార్చడం, 13వ తేదీన గుడి మెలిగే కార్యక్రమం, 14న భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోవడం, 15న జాతర ముగింపు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిథిగా తహసీల్దార్ శ్వేత, డిప్యూటీ తహసీల్దార్ కోమల, జాతర కమిటీ చైర్మన్ పెనుక నాగయ్య, కార్యదర్శి పూజారి వాసం భద్రయ్య పాల్గొన్నారు.

గుడిలోకి దళితుల ప్రవేశాన్ని అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట దళిత సంఘాల నాయకుల ధర్నా

ధర్నా చేస్తున్న దళిత సంఘాల నాయకులు

నర్సింహులపేట, ఫిబ్రవరి 5: మండలంలోని జయపురంలో గుడిలోకి దళితుల ప్రవేశాన్ని అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ ఈనెల 14న జరగనున్న సీతారామ స్వామి కల్యాణం సందర్భంగా గుడికి రంగులు వేస్తున్నట్లు తెలిసి స్థానిక పెయింటర్లు సంప్రదించగా దళితులకు రంగులు వేయడానికి ఇవ్వమని చెప్పారు. నెల్లికుదురు మండలం బ్రాహ్మణకొత్తపల్లికి చెందిన పెయింటర్‌కు పని అప్పగించారు. అతడు వర్కర్లుగా స్థానిక దళిత యువకులైన గుండెపాక చందు, వనగండ్ల మహేందర్, మందుల మహేందర్ వెళ్లగా 'మీరు దళితులు.. కాంట్రాక్టర్ మీ కులం వాడేనా.. అయితే కాంట్రాక్టు ఇచ్చేవాళ్లం కాదు. మీరు రాకూడు' అన్నట్లు తెలిపారు. తహసీల్దార్ నాగరాజుతోపాటు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఇరుగు రవి, కేవీపీఎస్ జిల్లా నాయకుడు మందుల యాకుబ్, మండల ఇన్‌చార్జి ఐనాల వెంకన్న, ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు దూరు శ్రీపాల్, పరశురాములు, గిరి, సురేశ్, రామ్మూర్తి ఉన్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ సెక్రటరీ తనిఖీ

విద్యార్థులతో మాట్లాడుతున్న ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ సెక్రటరీ సపావత్ వెంకన్న

కురవి(సీరోలు), ఫిబ్రవరి 5: సీరోలు మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను (ఈఎంఆర్ఎస్), కళాశాలను రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ సెక్రటరీ సపావత్ వెంకన్న బుధవారం సందర్శించారు. మంగళవారం రాత్రి పాఠశాల, కళాశాలలో ఫేర్‌వెల్ కార్యక్రమంలో విద్యార్థిని సపావత్ రోజా(16) నృత్యం చేస్తూ కుప్పకూలి మృతిచెందిన విషయం తెలిసిందే. పాఠశాలను ఆయన సందర్శించి, అన్ని తరగతుల విద్యార్థినీ విద్యార్థులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఏఎన్ఎం నుంచి వివరాలు సేకరించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులతో సమావేశం నిర్వహించి విద్యార్థినుల ఆరోగ్య విషయంలో వ్యక్తిగత విషయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోలీస్ వాహన డ్రైవర్ తొలగింపు

'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్

నర్సింహులపేట, ఫిబ్రవరి 5: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రైవేట్ డ్రైవర్‌ను తొలగించినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. అతడు మండల అధికారి తన బంధువేనని, తాను చెబితే పనులన్నీ అవుతాయని, లేకుంటే ఆగిపోతాయంటూ వాగుల్లో ఇసుక దందా, నల్లబెల్లం, బియ్యం తనిఖీలతో హల్‌చల్ చేస్తుండటంతో 'నమస్తే తెలంగాణ'లో బుధవారం 'దందాల్లో దాదా?' అనే శీర్షిక కథనం ప్రచురితమైంది. దీంతో ఎస్సీ ఆదేశాల మేరకు అతడిని తొలగించినట్లు ఎస్సై తెలిపారు.

మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి

కేజీబీవీని తనిఖీ చేసిన కలెక్టర్

నెల్లికుదురు కేజీబీవీ పరిసరాలు పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్‌సింగ్

నెల్లికుదురు, ఫిబ్రవరి 5: మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ అద్వైత్‌సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్‌షెడ్, డైనింగ్‌హాల్, తరగతి గదులు, స్టోర్‌రూం, పరిసరాలను పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులున్నారు? మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? తదితర విషయాలను కేజీబీవీ ప్రత్యేకాధికారి సుమలతను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని, విద్యార్థుల మానసిక ఆరోగ్య స్థితిగతులను పరిశీలించాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వసతి గృహంలో శానిటేషన్ చేస్తుండాలన్నారు. వంట కార్మికులు పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యతోపాటు విద్యార్థులను క్రీడలు, మానసిక వికాసంలో మంచి ఫతాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, 10 ఫలితాల్లో ఉత్తమ స్థానాలు సాధించాలని సూచించారు. తహసీల్దార్ రాజు, ఆర్ఐ ఎండ అబ్దుల్ రెహమాన్, కేజీబీవీ ఎస్ఓ ఇల్లందుల సుమలత పాల్గొన్నారు.

నులి పురుగుల దినోత్సవాన్ని నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్: జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పక్కా ప్రణాళికతో నిర్వహించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆరు నెలలకోసారి ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని విజయవంతం చేయాలన్నారు.

బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

డోర్నకల్, ఫిబ్రవరి 5: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న అన్నారు. బుధవారం పట్టణంలోని గాంధీ సెంటర్‌లో తెలంగాణ రైతు సంఘం నాయకులు బడ్జెట్ పత్రాలు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం చేకూర్చేలా ఉందన్నారు. జిల్లా సంఘం నాయకులు బొమ్మన అశోక్, ఉప్పనపల్లి శ్రీనివాస్, బొబ్బ వెంకటరెడ్డి, దాసరి మల్లేశం, పెంటిక వెంకట్రాములు, ఎండీ నవాబ్, బద్దెల వెంకటేశ్వర్లు, రాజేందర్, రవి పాల్గొన్నారు.

డోర్నకల్: నిరసన తెలుపుతున్న తెలంగాణ రైతు సంఘం నాయకులు

బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

కేసముద్రం, ఫిబ్రవరి 5 : చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు చొప్పరి శేఖర్ అన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సౌజన్యకు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనూ కులగణన జరుగాలని డిమాండ్ చేశారు. బీసీల అభివృద్ధి కోసం బడ్జెట్‌లో రూ.2లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాసు సాయిచరణ్, మడత నారాయణ, సట్ల విజేందర్ ఉన్నారు.

గుంజేడు సెక్షన్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలి

కొత్తగూడ, ఫిబ్రవరి 5: గూడూరు అటవీశాఖ రేంజ్ పరిధిలోని గుంజేడు సెక్షన్ అధికారి హట్యాసింగ్ కలపను స్మగ్లర్లకు దోచిపెడుతూ, టేకు చెట్లను అమ్మకానికి పెడుతున్నాడని, అతడిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ ఆగబోయిన రవి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంజేడు ముసలమ్మ జాతరకు వచ్చే భక్తులను అతడు భయభ్రాంతులకు గురిచేస్తుంటాడని, అడ్డు చెప్పిన వారిని దూషిస్తుంటాడని పేర్కొన్నారు. డీఎఫ్ఓగా తక్షణమే విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంజీవ్, జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగరావు, అల్లెం జంపయ్య, జీవన్ పాల్గొన్నారు.

వైద్యం వికటించి 9వ తరగతి విద్యార్థి మృతి

తొర్రూరు ఫిబ్రవరి 5: వైద్యం వికటించి 9వ తరగతి విద్యార్థి మృతి చెందిన ఘటన తొర్రూరు పట్టణంలో చోటు చేసుకుంది. విద్యార్థి తల్లి తెలిపిన వివరాల ప్రకారం.. కంఠాయపాలెం గ్రామానికి చెందిన దాస రోజు సిద్ధార్థ(16) 9వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల జ్వరంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు అతనిడిని తొర్రూరులోని బాలాజీ నర్సింగ్ హోమ్‌కు తీసుకొచ్చారు. ఆస్పత్రిలో వైద్యులు ఎక్కువ డోసు ఇచ్చిన కారణంగా బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. చికిత్స పొందుతూ అకస్మాత్తుగా మృతిచెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న తొర్రూరు సీఐ గణేశ్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మరణానికి కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రోడ్డుపై నిరసన చేస్తున్న తండా వాసులు

ఎన్‌హెచ్ సర్వేను అడ్డుకున్న తండావాసులు

ఆందోళనకారులను వాహనంలోకి ఎక్కిస్తున్న పోలీసులు

అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 5 : మున్సిపాలిటీ పరిధిలోని సలార్‌తండాలో బుధవారం పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు ఎన్‌హెచ్–930పీ నిర్మాణానికి సర్వే ప్రారంభించారు. తండా వాసులు సర్వేను అడ్డుకుని రోడ్డుపై నిరసన తెలిపారు. స్థానికులు భూక్య హచ్చి, అనుసూర్య, కల్పన, సుభాషిణి, కల్యాణి మాట్లాడుతూ అనేక ఏళ్లుగా ఇక్కడి భూములను నమ్ముకుని జీవిస్తున్నామని, ఇప్పుడు పచ్చని పొలాల్లో వలికొండ నుంచి భద్రాచలం వైపు వెళ్లే జాతీయ రహదారి నిర్మించేందుకు సర్వే చేస్తున్నారని తెలిపారు. గతంలో సర్వే చేసిన ఉన్న అలాట్‌మెంట్‌ను రాజకీయ పలుకుబడి ఉన్న వారు మార్చారని, ఇప్పుడు తమ పొలాల నుంచి వేయాలని చూస్తే ఊరుకునేది లేదని పేర్కొన్నారు. సుమారుగా 100 మందికి చెందిన ఇండ్లు, పొలాలకు తీవ్ర నష్టమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు సర్ది చెప్పినా వినకపోవటంతో రైతులను అరెస్ట్ చేసి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

న్యాయవాదులపై దాడులు అమానవీయం

తొర్రూరులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా

నిరసన తెలుపుతున్న తొర్రూరు న్యాయవాదులు

తొర్రూరు, ఫిబ్రవరి 5: న్యాయవాదులపై దాడులు అమానవీయకరమని, తాజాగా న్యాయవాది గంధం శివపై ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి, సిబ్బంది దాడి చేసి గాయపరిచడంపై న్యాయవాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానికంగా నిరసన తెలిపారు. జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం మాట్లాడుతూ చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులు దాడులకు పాల్పడటం పూర్తిగా అన్యాయమని, బాధ్యులైన పోలీసులపై తక్షణమే సస్పెన్షన్ విధించి, క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వైస్ ప్రెసిడెంట్ అలువాల శ్రీశైలం, స్పోర్ట్స్ సెక్రటరీ నాగరాజు, సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న, ప్రేమ్‌చందర్, ముకుందరావు, వల్లపు మధుసూదన్, వల్లపు మహేశ్, పొడకంటి యాకంబరం, వెంకట రత్నం, వల్లపు అయిలోని, బానోత్ లాలు, మైలపాక అశోక్, యాకేందర్, నర్కుటి గోపాల్, విజయ, శ్రీను, కుమార్ పాల్గొన్నారు.

సబ్సిడీ ట్రాక్టర్ ఇప్పిస్తానని మోసం చేశాడు

ఏఈవోపై డీఏఓకు ఫిర్యాదు

కురవి(సీరోలు), ఫిబ్రవరి 5: సబ్సిడీ ట్రాక్టర్ ఇప్పిస్తానని చెప్పి రూ.5లక్షలు తీసుకొని ఏఈఓ మోసం చేశాడంటూ ఓ రైతు బుధవారం జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మలకు ఫిర్యాదు చేశాడు. సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామానికి చెందిన కొండ్లె సీతరాములు బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. చింతపల్లి క్లస్టర్‌లో ఏఈవోగా గతంలో పనిచేసిన బానోత్ కల్యాణ్ సబ్సిడీ ట్రాక్టర్ మంజూరైందని రూ.5లక్షలు తీసుకెళ్లాడని, రాకపోవడంతో అడిగితే రేపు, మాపు అంటూ దాటవేస్తున్నాడని తెలిపారు. అతడి నుంచి డబ్బులు ఇప్పించాలని అధికారులను వేడుకున్నాడు. కాగా ఏఈవో కల్యాణ్ రైతుల బీమా సొమ్మును తన ఖాతాలోకి మరల్చుకున్నాడనే కారణంతో ఇప్పటికే సస్పెండ్ అయ్యాడు.

'చలో హైదరాబాద్'ను జయప్రదం చేయాలి

నర్సింహులపేట/గార్ల, ఫిబ్రవరి 5: ఈనెల 20న హైదరాబాద్‌లో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం కరపత్రం ఆవిష్కరించారు. న్యూడెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. దీంతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు చిర్ర యాకయ్య ఊడుగుల పెద్ద లింగన్న, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గొడిశాల మనోజ్, నాయకులు సంతోశ్, సురేశ్, రాజేశ్, వెంకటేశ్ ఉన్నారు. గార్ల మండలం గోపాలపురంలో కరపత్రాలు ఆవిష్కరించారు. న్యూడెమోక్రసీ నాయకుడు జడ సత్యనారాయణ మాట్లాడుతూ రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు కాలేదన్నారు. నాయకులు గణేశ్, శంకర్, వీరభద్రం, నర్సయ్య పాల్గొన్నారు.

కురవి మండలంలోనే కొనసాగించాలి

మహబూబాబాద్ రూరల్/ కురవి(సీరోలు), ఫిబ్రవరి 5: చింతపల్లి, కొత్తూరు(సీ) గ్రామాలను సీరోలు మండలంలో కలపడం కాకుండా యథావిధిగా కురవి మండలంలో కొనసాగించాలని బుధవారం జడ్పీ సీఈవో పురుషోత్తంకు గ్రామస్తులు మామిండ్ల వెంకన్న, నర్సయ్య, బాలాజీ, మంగీలాల్ వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ తమ గ్రామాలు కురవి మండలానికి సమీపంలోనే ఉన్నాయని, సీరోలు మండలంలో కలపడం వల్ల పిల్లల సర్టిఫికెట్స్, పలు కార్యక్రమాలకు హాజరు కావటానికి ఇబ్బంది కరంగా ఉందని, వెంటనే కురవి మండలంలో కలిసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చింతపల్లి రెవెన్యూ గ్రామాన్ని పూర్వపు కురవి మండలంలో కొనసాగించాలని గ్రామస్తులు బుధవారం ఎంపీడీవో వీరబాబుకు వినతిపత్రం అందచేశారు. మాజీ వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య, జెర్రిపోతుల రంగన్న గౌడ్, వెంకన్న, నర్సయ్య, వీరన్న, బాలాజీ, మంగీలాల్ పాల్గొన్నారు.

బాలికలు విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

మహబూబాబాద్ రూరల్/ గార్ల, ఫిబ్రవరి 5 : ఆశ్రమ పాఠశాలలోని బాలికలు విద్యపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని హెచ్ఎం పొడుగు నర్సయ్య అన్నారు. బుధవారం మహబూబాబాద్ పాఠశాల ఆవరణలో హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాయిస్ ఫర్ గర్ల్స్ అనే కార్యక్రమాన్ని పది రోజులు నిర్వహించగా, ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునిక ప్రపంచంలో మంచి ప్రవర్తన నియమాళితోపాటు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సాంఘిక దురాచారాలు, రుగ్మతలపై బాలికలకు అవగాహన కల్పించారు. హెచ్‌డబ్ల్యూవో అనిత, శ్రీనిత్య, టీచర్లు పాల్గొన్నారు. గార్లలో ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పలు అంశాలపై జీసీడీవో విజయ అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినులకు యుక్త వయస్సులో రుతుక్రమం, హింస, ఆరోగ్యం, లింగ వివక్ష, అంటరానితనం, మూఢ నమ్మకాలు, రానున్న రోజులల్లో సభి దిశా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. హెచ్ఎం సిద్దబోయిన జోగయ్య, ఉపాధ్యాయులు ఎల్లయ్య, పద్మ, రుక్కి, హనుమంతు, వీరన్న, రాము పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

కమిషనర్‌ను సన్మానిస్తున్న మాజీ వార్డు కౌన్సిలర్లు శరత్‌బాబు, బాసిక అశోక్

డోర్నకల్, ఫిబ్రవరి 5: డోర్నకల్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉదయ్ కుమార్‌ను బుధవారం మాజీ కౌన్సిలర్లు బోర గల్ల శరత్‌బాబు, బాసిక అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. స్వీట్స్ అందజేసి, అభినందనలు తెలిపారు. బీఆర్ఎస్ బీసీ సెల్ నాయకుడు సుర మధు పాల్గొన్నారు.

10న అప్రెంటీస్ మేళా

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 5 : ఈనెల 10న ప్రభుత్వ ఐటీఐలో గుర్తింపు పొందిన వివిధ రకాల కంపెనీల ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎన్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ ఐటీఐలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు అప్రెంటీస్ తర్వాత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న వారు వెబ్‌సైట్ ద్వారా పేర్లు నమోదు చేసుకున్న కాపీ, రెండు పాస్‌ఫొటోలు, ఐటీఐ సర్టిఫికెట్, ఆధార్ జిరాక్సులతో హాజరు కావాలని సూచించారు.

చుక్క శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ

శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 5 : మండల పరిధిలోని శనిగపురం గ్రామానికి చెందిన చుక్క శ్రీనివాస్ కుమారుడు శ్రీచరణ్ మేడ్చల్‌లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బుధవారం ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు శనిగపురం వెళ్లి శ్రీనివాస్‌ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

శతాధిక వృద్ధురాలు మృతి

లచ్చమ్మ (ఫైల్)

ఇనుగుర్తి, ఫిబ్రవరి 5: మండల కేంద్రానికి చెందిన శతాధిక వృద్ధురాలు నరెడ్ల లచ్చమ్మ(105) అనారోగ్యంతో మంగళవారం అర్ధరాత్రి మృతిచెందినట్లు కుమారుడు నరెడ్ల నర్సయ్య తెలిపారు. మనవరాళ్లు పాడె మోయడం చూసిన గ్రామస్తులు కన్నీరు పెట్టుకున్నారు.

ఎరువుల షాపుల్లో స్టాక్ బోర్డులు పెట్టాలి

నర్సింహులపేట, ఫిబ్రవరి 5: ఎరువులషాపు ముందు స్టాక్, ధర పట్టిక ఏర్పాటు చేయాలని మరిపెడ ఏడీఏ విజయ్‌చందర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎరువుల షాపులను తనిఖీలు చేశారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, మన గ్రోమోర్ సెంటర్, అగ్రోస్ రైతు సేవ కేంద్రం, పెద్దనాగరం ఎరువుల షాపులను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్స్, బిల్లు బుక్కులు, ఈపాస్ మిషన్‌లో స్టాక్, గోడౌన్‌లో స్టాక్, ఎరువుల లైసెన్సులు పరిశీలించారు. ఎరువుల దుకాణాదారులు ఎమ్మార్పీకి మించి ఎరువులు అమ్మొద్దని, యూరియాను బ్లాక్ మార్కెట్‌లోకి తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవో గంధం వినయ్ కుమార్ ఉన్నారు.

చందూలాల్‌ను అభినందించిన రెడ్యా

చిన్నగూడూరు, ఫిబ్రవరి 5 : లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన ఆంగోత్ చందూలాల్ బుధవారం ఉగ్గంపల్లిలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా రెడ్యా చందూలాల్‌ను సన్మానించి అభినందించారు. మైనార్టీ జిల్లా నాయకుడు ఆయూబ్‌పాషా, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు సురేష్ ఉన్నారు.

వినియోగదారుల అవగాహన సదస్సు

మరిపెడ, ఫిబ్రవరి 5: విద్యుత్ వినియోగదారుల సదస్సును పురపాలక సంఘం పరిధిలోని భార్గవ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ఎస్ఈ నరేష్ మాట్లాడుతూ వేసవిలో నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు. విద్యుత్ సమస్యలు, విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చటం, హెచ్చుతగ్గులు, లోపాలు ఉన్న మీటర్లు, నూతన సర్వీసులు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, తదితర సమస్యలపై ఫిర్యాదు చేయాలన్నారు. విద్యుత్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. డీఈ మధుసూదన్, డీ అజయ్, మరిపెడ, చిన్నగూడూరు ఏఈలు పావని, నవ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-332462

CHANGE OF NAME

I, **POCHAMPELLY HARITHA W/o BHAGAVAN REDDY,** R/o. H.No: 3-40/1, Varikole (V), Nadikuda (M), Hanumakonda Dist - 506391 T.G. Changed my name from **UMADEVI B D/o RAJI REDDY B** to **POCHAMPELLY HARITHA W/o BHAGAVAN REDDY,** for all purposes.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫ్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326545

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

దళితులకు 20శాతం రిజర్వేషన్ పెంచాలి

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

నెల్లికుదురు, ఫిబ్రవరి 5: ఎస్సీ వర్గీకరణ బిల్లును రద్దు చేసి దళితులకు 20శాతం రిజర్వేషన్ పెంచాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేశ్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభ, శాసనమండలి ఉభయ సభల్లో ఆమోదించడాన్ని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలోని ఆంబేద్కర్ సెంటర్‌లో మాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. జిల్లా అధ్యక్షుడు మహేశ్ మాట్లాడారు. మాల మహానాడు నాయకులు దాసరి యాకయ్య, చదల యాకాంతం, మద్దెల రమేశ్, బాణాల సంజీవ, రజినికుమార్, రాములు, వెంకటయ